
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448


# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 274 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 19 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 274 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 19 August 2024 PAGES : 8 PRICE : 5/-



## బిజినెస్ సెంటర్‌గా

# శ్రీ సిటీ

- నేడు తిరుపతి శ్రీ సిటీలో సీఎం చంద్రబాబు పర్యటన
- శ్రీ సిటీలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న చంద్రబాబు
- ఆయా సంస్థల ద్వారా రూ.900 కోట్ల పెట్టుబడులు
- 2,740 మందికి ఉపాధి
- మరో రూ.1,213 కోట్ల మే ఒప్పందాలు కుదుర్చుకోనున్న ఏపీ ప్రభుత్వం

**తిరుపతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19(సోమవారం)న తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారు. శ్రీసిటీ(%బాతీఅ జఓఎ%)లో పలు కంపెనీల భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. ముందుగా సోమవారం రోజున ఉండవల్లిలోని తన నివాసం నుంచి ఉదయం 10గంటలకు తిరుపతికి బయలుదేరుతారు. ఉదయం 11:30గంటలకు తిరుపతి ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అనంతరం అక్కడ్నుంచి హెలికాప్టర్ ద్వారా శ్రీసిటీకి ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. శ్రీ సిటీలోని పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. శ్రీ సిటీలో 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. మరో 7 సంస్థలకు శంకుస్థాపన చేయనున్నారు. ఆయా సంస్థల ద్వారా రూ.900 కోట్ల పెట్టుబడితో 2,740 మందికి ఉపాధి లభించనుంది. మరో 1,213 కోట్ల పెట్టుబడికి ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోనుంది. రేపటి పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు శ్రీ సిటీ బిజినెస్ సెంటర్ లో పలు కంపెనీల సీఈవోలతో సమావేశం కానున్నారు. శ్రీసిటీలో ముందుగా 15సంస్థల కార్యకలాపాలను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. అలాగే మరో ఏడు సంస్థల ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తారు. మ్మొత్తం రూ.900 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటయ్యే ఈ సంస్థల ద్వారా 2,740మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మరో రూ.1,213కోట్ల పెట్టుబడులకు సంబంధించి నాలుగు ప్రముఖ కంపెనీలతో అక్కడే ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. అనంతరం శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల - మిగతా3లో



## అన్నా క్యాంటిన్ల ఖర్చు

# రూ. 200 కోట్లు

- గడువుకున్నా ముందే టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు పేరుతో తీసుకొచ్చిన పథకం అన్న క్యాంటీన్లు.
- ఒక్కో క్యాంటీన్లో సుమారు 350 మందికి సరిపడా ఆహారాన్ని మూడు పూటలా అందుబాటులో
- 35 వేల మందికి రాత్రి సమయంలో భోజనం
- ఎన్ని సంక్షేమ పథకాలున్నా.. పేదల కడుపు నింపుతున్నది మాత్రం అన్నక్యాంటీనే.
- ప్రస్తుత లెక్కల ప్రకారం ఏడాదికి సుమారు 200 కోట్ల రూపాయలు దీనికి ఖర్చవుతుందని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

**గుంటూరు**

అమ్మ.. అన్న..పేరు ఏదైతేనేం.. పేదోళ్ల కడుపులు నింపడానికి? ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా? తాము పెట్టుకున్న గడువుకున్నా ముందే టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు పేరుతో తీసుకొచ్చిన పథకం అన్న క్యాంటీన్లు. ఇక్కడ భోజనం చేయడానికి అర్హత అక్కర్లేదు. రేషన్ కార్డు చూపించ క్కర్లేదు. కడుపులో ఆకలి, చేతిలో 5 రూపాయలు ఉంటే - మిగతా3లో

## రేపు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు

- ముఖ్యమంత్రి సిద్ధరాయమ్మను విచారించేందుకు కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గ్లెహెూత్ అనుమతి
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే ఈ ఆందోళన కార్యక్రమం శాంతియుతంగా జరగాలి
- ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకూడదు
- పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సూచన

## ఏపీలో భూకబ్జాలపై బుల్డోజర్!

- ప్రతీ జిల్లాపైనా ఫోకస్ పెట్టిన ప్రభుత్వం
- జిల్లాలోనూ భూకబ్జాలు జరిగాయనేది కూటమి ప్రభుత్వం ఆరోపణ
- ఉత్తరాంధ్రలో భూదందాలు భారీగా జరిగాయని అనుమానం
- ఒక్కో కబ్జాను బయటకు తీసి, దాని వెనక ఉన్నదెవరో బయటపెట్టాలనుకుంటోన్న ప్రభుత్వం

**విజయవాడ**

ఏపీలో ప్రతి జిల్లాలోనూ భూకబ్జాలు జరిగాయనేది కూటమి ప్రభుత్వం ఆరోపణ. ముఖ్యంగా విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్రలో భూదందాలు భారీగా జరిగాయని అనుమానిస్తోంది. అందుకే, ఒక్కో కబ్జాను బయటకు తీసి, దాని వెనక ఉన్నదెవరో బయటపెట్టాలనుకుంటోంది. గత ఐదేళ్లలో జరిగిన భూ లావాదేవీలపై స్పెషల్ ఫోకస్ పెట్టిన.. సిసోడియా విశాఖలో కబ్జాలపై ఆరా తీస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీలో భూకబ్జాల అంతుతేల్చబోతోంది ఏపీ ప్రభుత్వం. ముఖ్యగా విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్రలో భారీగా భూములు దోచేశారనే ఆరోపణలు, ఫిర్యాదులు - మిగతా3లో



## అమెరికాలో తెలుగు సాఫ్ట్ వేర్ ఇంజినీర్ మృతి

- కాలిఫోర్నియాలో టెక్కీగా పనిచేస్తున్న బుచ్చిబాబు
- కుటుంబంతో కలిసి బీచ్ కు వెళ్లిన వైనం
- ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగి మృతి
- బుచ్చిబాబు స్వస్థలం ఏపీలోని ప్రకాశం జిల్లా ముండ్లమూరు

## నామినేటెడ్ పోస్టులపై

# బీజేపీ నజర్!

- బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి భారీగా అప్లికేషన్స్
- కీలక నేతలంతా నామినెటెడ్ పోస్టుల కోసం ఎదురుచూపులు
- నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఇప్పటికే ఫోకస్ పెట్టిన ప్రభుత్వం
- రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న కమలదళం



**విజయవాడ**

ఏపీలో కూటమి పార్టీల మధ్య నామినేటెడ్ పోస్టుల పోటీ నెలకొంది.. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికై నెలన్నర కావస్తున్నా నేపథ్యంలో ఇప్పుడు ఆ పార్టీల కీలక నేతలంతా నామినెటెడ్ పోస్టుల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఇప్పటికే టిడిపి, జనసేన కసరత్తు ప్రారంభించగా బీజేపీ సైతం తమకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ అవకాశాలను బేరిజు వేసుకుం టుంది.. తమకు సముచిత స్థానం కల్పించడమే పొత్తు ధర్మం అంటుంది. వివరాల్లోకి వెళ్తే.. నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ఫోకస్ పెట్టింది. - మిగతా3లో



## రాజ్యాంగంపై

# దాడి..

- ప్రధాని మోదీపై రాహుల్ ఫైర్
- మోదీ రాజ్యాంగంపై, రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తున్నారు
- ఉన్నత ఉద్యోగాల్లో లేటరల్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను బహిరంగంగానే లాక్కుంటున్నారు
- ప్రభుత్వ ఉద్యోగా నియామకం యూపీఎస్సీ ద్వారా కాకుండా.. ఆర్ఎస్ఎస్) ద్వారా జరుగుతోంది

## జగన్ పాలనలో అంతా విధ్వంసమే



- జగన్‌పై మంత్రి నిమ్మల రామానాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు
- జగన్ తన విధ్వంసకర పాలనకు ప్రజావేదిక కూల్చివేతతో శ్రీకారం చుట్టారు
- జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని లేకపోయినా ప్రతీ ఒక్కరిపై రూ. 2.50 లక్షల అప్పు ఉంది
- "యువతకు గంజాయి సంస్కృతిని నేర్పిన జగన్‌కు.. ప్రజాస్వామ్యంలో ఉండడానికి అర్హత లేదు"

**పాలకొల్లు**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు గుప్పిం చారు. జగన్ తన విధ్వంసకర పాలనకు ప్రజావేదిక కూల్చివేతతో శ్రీకారం చుట్టారని అన్నారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని లేకపోయినా ప్రతీ ఒక్కరిపై రూ. 2.50 లక్షల అప్పు ఉందని అన్నారు. "యువతకు గంజాయి సంస్కృతిని నేర్పిన జగన్‌కు.. ప్రజాస్వామ్యంలో ఉండడానికి అర్హత లేదు" అని మండిపడ్డారు. - మిగతా3లో

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com



# నామినేటెడ్ పోస్టులపై బీజేపీ నజర్!

-మొదటిపేజీ తరువాయి

కాకపోతే పోస్టుల పంపకాలే.. కూటమికి పెద్ద టాస్క్‌గా మారనున్నట్టు కనిపిస్తోంది. ఈ విషయంలో టిడిపి ,జనసేన ఇప్పటికే కసరత్తు ప్రారంభించగా.. ఇప్పుడు బీజేపీ సైతం తమకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ రేసులోకి వచ్చింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న కమలదళం మిత్రపక్షాల మాదిరే , కొత్తగా వారధి అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. అయితే, నామినేటెడ్ పోస్టుల ద్వారా పార్టీ విస్తరణ మరింత వేగవంతమవుతుందని భావిస్తున్న కమలం పార్టీ భవిష్యత్ నాయకులని తీర్చిదిద్దుకోవడానికి ఇదే మంచి అవకాశమనుకుంటోంది. అందుకే, పదవుల పంపకంలో తమకూ ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని పట్టుబడుతోంది.

ప్రజాక్షేత్రంలో ఉండేలా ప్రభుత్వం నుంచి ఏదో పదవి ఉంటే అది పార్టీ బలోపేతానికి కూడా ఎంతోకొంత ఉపయోగపడుతుందన్న ఆలోచనలో బీజేపీ ఉంది. అందుకే, ఈ పదవుల పంపకంపై ప్రధానంగా దృష్టిపెట్టింది. సాధారణంగా ఒకే పార్టీ అధికారంలో ఉంటే, అన్ని పోస్టులు ఆ పార్టీకే వస్తాయి. పంపకాల్లోనూ పెద్ద సమస్య ఉండదు. కానీ ఏపీలో ప్రస్తుతం మూడు పార్టీలతో ఏర్పడిన ప్రభుత్వం ఉంది.. కాబట్టి నామినేటెడ్ పదవుల పంపకం అంత ఈజీ కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన సీనియర్స్ అంతా పదవుల కోసం కళ్లల్లో ఒత్తులేసుకుని మరీ ఎదురుచూస్తున్నారు.

అయితే, తమకు అవకాశం ఇవ్వాలంటూ బీజేపీ నేతల నుంచి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి భారీగా అప్లికేషన్స్ వస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా రోజుకి 30 నుంచి 40 అప్లికేషన్స్ వస్తుండటంతో బిజెపి రాష్ట్ర అధినాయకత్వం, ప్రభుత్వ




పెద్దలతో మంతనాలు జరుపుతోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా, తమకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతోంది. ఇప్పటికే, బీజేపీ చీఫ్ పురందేశ్వరి, ఈ విషయాలన్నింటినీ సీఎం చంద్రబాబు ముందు ఉంచారు. పొత్తు ధర్మం ప్రకారం కేటాయింపులు జరగాలంటూ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను%ొ% చంద్రబాబుతో చర్చించారు పురంధేశ్వరి. కేంద్రంలో నామినేటెడ్ పోస్టులను టిడిపి, జనసేన అడుగుతున్నాయ్ కాబట్టి%ొ% రాష్ట్రంలోనూ తమకు తగిన అవకాశాలు ఇవ్వాలంటున్నారు కమలనాథులు. నామినేటెడ్ పోస్టుల పంపకాలపై ఇప్పటికే కూటమి పార్టీల మధ్య ఓ లెక్క కుదిరిందనే ప్రచారం కూడా జరుగుతోంది. టిడిపికి 60, జనసేనకి 30, బిజెపికి 10 శాతం చొప్పున పోటీ చేసిన సీట్ల ప్రకారం పదవుల పంపకం ఉంటుందని తెలుస్తోంది.

పొత్తు ధర్మం ప్రకారమైతే జనసేన, బీజేపీ నేతలకూ నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే నాయకులు, ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. పార్టీలకు పదవులకేటాయింపు ఒక్కటే కాదు.. వాటిని ఏకోటాలో, ఏయే నేతలకు కేటాయిస్తారన్నదీ ఉత్కంఠ రేపుతోంది. సీనియర్ల కోణంలో చూస్తే%ొ% బీజేపీలో ఆ లిస్టు ఎక్కువగా ఉంటుంది. టీడీపీతో కలిసి గతంలో నాలుగేళ్లు అధికారంలో ఉన్నా%ొ% పెద్దగా నామినేటెడ్ పోస్టులు దక్కలేదు. ఒక్క సోము వీర్రాజకు మాత్రం ఎమ్మెల్సీ పదవి లభించింది. అందుకే, ఈ సారి సోము వీర్రాజుకు రాజ్యసభ స్థానం ఇచ్చి, ఇతర సీనియర్లకు ఎమ్మెల్సీలు, కేబినెట్ హోదాతో నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. బీజేపీలో చాలామంది సీనియర్లు టిక్కెట్‌కోసం ప్రయత్నించి.. విఫలమయ్యారు. విష్ణువర్దన్ రెడ్డి అనంతపురం జిల్లా కదిరి స్థానం కోసం గట్టిగా ప్రయత్నించినా%ొ% ధర్మవరం సీటును బీజేపీకి కేటాయించడంతో సాధ్యం కాలేదు%ొ% సోము వీర్రాజు, మాధవ్ , భాను ప్రకాష్‌లాంటి సీనియర్ నేతలు కూడా%ొ% టిక్కెట్ల కోసం ప్రయత్నించి హైకమాండ్ నిర్ణయానికి తలొగ్గక తప్పలేదు. టికెట్‌రాకపోయినా%ొ% కూటమి గెలుపుకోసం పనిచేశారన్న పేరు మాత్రం సంపాదించారు. అందుకే ఇప్పుడు తమకు పదవులు ఇవ్వాలని కోరుకుంటున్నారు. అలాగైతేనే, కష్టానికి తగ్గఫలితం, గుర్తింపు దక్కుతుందన్న నమ్మకం కార్యకర్తలు, నేతల్లో కలుగుతుందంటున్నారు.

అయితే ఇప్పటివరకు కూటమి పార్టీల మధ్య నామినేటెడ్ పదవులపై అఫీషియల్ మీటింగ్ జరగలేదు. కాబట్టి, ఎవరికి ఎన్ని పదవులనే విషయంలో.. జరిగేదంతా ప్రచారమే అంటున్నాయి కూటమి పక్షాలు. త్వరలోనే ఈ పదవుల పంపకాలపై ఒక స్పష్టత మాత్రం వస్తుందని చెబుతున్నాయి. మరి, స్పష్టత ఎలా ఉంటుంది? బిజెపి కోరుకుంటున్నట్టు తగిన ప్రాధాన్యం లభిస్తుందా? లేదా? చూడాలి.

# అన్నా క్యాంటీన్ల ఖర్చు రూ. 200 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

చాలు.. అన్న క్యాంటీన్లోకి అడుగుపెట్టొచ్చు. ఓ పెద్ద హోటల్ అందించేంత మెనూతో, అత్యంత శుభ్రతతో భోజనం వడ్డిస్తారు. నిజానికి గతంలోనే కూలీలు, కార్మికులు, డ్రైవర్లు, వీధుల్లో షాపులు నడిపించేవారు.. ఇలా ఎంతో మంది పేదల ఆకలి తీర్చింది అన్న క్యాంటిన్. జస్ట్ 5 రూపాయలకే పరిశుభ్రమైన ఆహారం దొరుకుతూ ఉండటంతో పెద్ద సంఖ్యలో పేదలు వీటిని ఉపయోగించుకున్నారు. ఆ తర్వాత ఐదేళ్లు వీటికి బ్రేక్ పడింది. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించింది. ఉద్దేశం ఏదైనా.. రాజకీయంగా ఎవరెన్ని కామెంట్లు చేసినా.. పట్టణాల్లోని పేద, దిగువ మధ్యతరగతి వారి ఆకలిబాధ తీర్చాయి అన్న క్యాంటీన్లు. అందులో ఎలాంటి సందేహాలు లేవు.

### అక్షయపాత్ర సహకారం

అన్న క్యాంటీన్లలో కేవలం ప్రభుత్వ పాత్ర మాత్రమే లేదు. ఒకరకంగా అన్న క్యాంటీన్ బిల్డింగ్ కట్టించి, భోజనాలు తీసుకొచ్చే హాట్ బాక్స్‌లను మాత్రమే ప్రభుత్వం అరేంజ్ చేస్తుంది. ఆహారం రుచికరంగా వండి సమయానికి తగ్గట్టుగా ట్రాన్స్‌పోర్ట్‌తో సహా తీసుకొచ్చేది మాత్రం హరే కృష్ణ మూమెంట్‌కు చెందిన అక్షయ పాత్ర సంస్థ. బియ్యం కొనటం, వండటం, రుచికరంగా కూరలు వండి జాగ్రత్తగా తీసుకురావడం.. ఈ బాధ్యత తీసుకుంటోంది అక్షయపాత్ర ఫౌండేషన్. పైగా అన్న క్యాంటీన్ల విషయంలో ప్రభుత్వం ఖర్చు పెట్టేది చాలా తక్కువ. రోజుకు ఒక్కో మనిషికి మూడు పూటలకు కలిపి 90 రూపాయలు ఖర్చు అవుతుండగా 15 రూపాయలు మాత్రమే పేదవారి నుంచి కట్టించుకుని.. మిగతా 75 రూపాయలను ప్రభుత్వమే చెల్లించనుంది. మూడు పూటలా కలిపి రోజూ లక్షా 5వేల మంది పేదలకు ఆహారం సరఫరా చేయనున్నారు. ఉదయం 35వేల మందికి టిఫిన్ అందిస్తారు. అంతే స్థాయిలో 35వేల మందికి మధ్యాహ్నం, 35 వేల మందికి రాత్రి సమయంలో భోజనం పెడతారు. ఒక్కో క్యాంటీన్లో సుమారు 350 మందికి సరిపడా ఆహారాన్ని మూడు పూటలా అందుబాటులో ఉంచుతారు. ఎన్ని సంక్షేమ పథకాలున్నా.. పేదల కడుపు నింపుతున్నది మాత్రం అన్నక్యాంటీనే. ప్రస్తుత లెక్కల ప్రకారం ఏడాదికి సుమారు 200 కోట్ల రూపాయలు దీనికి ఖర్చవుతుందని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే, ఈ కార్యక్రమం కోసం విరాళాలు సేకరిస్తోంది ప్రభుత్వం. స్వయంగా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. తెలుగు ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందుకురావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అనవసర ఖర్చులు, ఆడంబరాలు, పెళ్లి ఖర్చులు తగ్గించుకొని అన్న క్యాంటీన్ ట్రస్టుకు విరాళాలివ్వండి. సేవ చెయ్యాలన్న ఆలోచనతో దాతలు ముందుకు రావాలి. మీరు మంచి పనికోసం 10 రూపాయలు ఖర్చు పెడితే.. మీ ఆదాయం 100 రూపాయలు పెరుగుతుంది. విరాళాలిచ్చేందుకు మరింత సౌకర్యంగా ఉండేందుకు డిజిటల్ విరాళాల స్వీకరణకు కూడా ఏర్పాట్లు చేశాం" అని చంద్రబాబు గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా దాతలకు పిలుపునిచ్చారు. ఒక్కరోజేప్రభుత్వానికి అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం సుమారు రూ.2కోట్లకు పైగా విరాళాలను దాతలు అందించారు. దీంతో ఇలా సేకరించిన విరాళాలకు అకౌంట్‌బులిటీ ఉండాలనే ఉద్దేశంతో ఎస్‌బిఐలో ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరిచింది ప్రభుత్వం. ఎవరైనా విరాళాలు అందించాలనుకుంటే ఆ ఖాతాకు కూడా నేరుగా పంపించవచ్చు.అన్న క్యాంటీన్ల విరాళాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్యాంక్ ఖాతా వివరాలు

**ఖాతా పేరు: అన్న క్యాంటీన్స్**
ఖాతా నెంబర్: 37818165097
బ్రాంచి: చంద్రమౌళినగర్, గుంటూరు
ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: ాఃఐఔ0020541

రాష్ట్ర వ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోగా ప్రారంభించాలన్నది ప్రధాన లక్ష్యం. అందులో భాగంగా ఇప్పటికే 100 క్యాంటీన్లు మొదలయ్యాయి. సెప్టెంబర్ మొదటి వారానికల్లా మిగతా వాటిని కూడా ప్రారంభిస్తామని ఏపీ సీఎం చెప్పారు. " అన్న క్యాంటీన్లను ట్రస్టు ద్వారా శాశ్వతంగా కొనసాగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. త్వరలోనే గిరిజన ప్రాంతాల్లో మండలానికో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు.

## విచారణలను ప్రభావితం చేస్తున్న

# పోలీస్ బాస్‌లు

కేసులను నీరుగార్చేలా యత్నాలు

**విజయవాడ :** వైసీపీ ప్రభుత్వంతో అంటకాగారనే ఆరోపణలతో పోస్టింగ్ దక్కక వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారులకు మెమోలు జారీ చేయడం వెనుక ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరుపుతున్న పలు అంశాలపై దర్యాప్తును ప్రభావితం చేస్తున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి.ఏపీలో వైసీపీ ప్రభుత్వంతో అంటకాగారనే ఆరోపణలతో పోస్టింగ్‌లకు దూరమైన ఐపీఎస్ అధికారులపై డీజీపీ చర్యలు చేపట్టారు. పోస్టింగ్ లేకపోవడంతో ఆఫీసుకు రాకుండా కాలక్షేపం చేస్తున్న ఐపీఎస్‌లపై బుధవారం కొరడా ఝుళిపించారు. హెడ్ క్వార్టర్లు విడిచి వెళ్లకూడదనే ఆదేశాలను పాటించకుండా పలువురు ఐపీఎస్‌లు ఇతర ప్రాంతాల్లో ఉండటంతో చర్యలు చేపట్టారు. వెయిటింగ్‌లో ఉన్న అధికారులు రోజూ ఉదయం పదికల్లా ఆఫీసుకు రావాలని ఆదేవించారు.పోస్టింగ్ లేకుండా వెయిటింగ్‌లో ఉన్నా ఐపీఎస్‌లు ఇకపై రోజూ డీజీపీ ఆఫీసులో హాజరు కావాలని ఆదేశిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. పత్తా లేకుండా పోయిన డీజీ స్థాయి నుంచి పలు హోదాల్లో ఉన్న ఐపీఎస్‌లు ఈ జాబితాలో ఉన్నారు. మొత్తం 16మంది పేర్లతో కూడిన జాబితాతో డీజీపీ మెమో జారీ చేశారు. వీరంతా ఇకపై డీజీపీ కార్యాలయంలో రోజూ అటెండెన్స్ నమోదు చేయాల్సి ఉంటుంది.పోస్టింగ్ లేకపోవడంతో విధులకు హాజరు కాని ఐపీఎస్‌లపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. వీరిలో డీజీ స్థాయి అధికారులు పీవీ సునీల్ కుమార్, పిఎస్సార్ ఆంజనేయులు సహా 16మంది ఐపీఎస్‌లు ఇకపై రోజూ డీజీపీ ఆఫీసుకు రావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆఫీసర్స్ వెయిటింగ్ హాల్లో ఉన్న అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని మెమోలో పేర్కొన్నారు. ఉదయం పది నుంచి అందుబాటులో ఉండాలని విధులు ముగించుకుని వెళ్లే సమయంలో సమయం నమోదు చేయాలని అత్యవసర విధుల కేటాయింపుకు డీజీపీకి అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.వెయిటింగ్‌లో ఉన్న వారిలో డీజీ క్యాడర్‌లో ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పిఎస్సార్ ఆంజనేయులు, మాజీ సీఐడీ చీఫ్ పీవీ సునీల్ కుమార్, అదనపు డీజీ సిఐడి మాజీ చీఫ్ ఎన్.సంజయ్, విజయవాడ మాజీ సీపీ తాతా కాంతిరాణా, ఐజీ పాలరాజు, సీఐడీ ఐజీ కొల్లి రఘురామిరెడ్డి, డిఐజి అమ్మిరెడ్డి, సిహెచ్ విజయరావు, విశాల్ గున్నీ, ఎస్పీ క్యాడర్‌లో ఉన్న అన్బురాజన్, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి, రఘువీరా రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణకాంత్ పాటిల్‌సంజయ్, కొల్లి రఘురామరెడ్డి, సంజయ్ ఉన్నారు.డీజీ స్థాయి ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్ ఇవ్వకపోవడం సాధారణమే అయినా, వారు రోజూ కార్యాలయాలకు వచ్చి అటెండెన్స్ నమోదు చేయాలని ఆదేశించడం వెనుక అసలు కారణాలు వెలుగు చూశాయి. వెయిటింగ్ లో ఉన్న ఐపీఎస్ లకు మెమో జారీ వెనుక ఇంటెలిజెన్స్ నివేదికలు కారణంగా తెలుస్తోంది.ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇసుక తవ్వకాలు, మద్యం విక్రయాలు, ఏపీ ఫైబర్ నెట్ సహా పలు అంశాలపై విచారణకు ఆదేశించింది. వీటిలో కొన్ని కేసుల్ని ఏపీసీఐడీకి అప్పగించింది. ఈ పరిణామాలపై ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది. అయితే ప్రభుత్వం విచారణకు ఆదేశించిన కేసులను నీరుగార్చేలా వెయిటింగులో ఉన్న కొందరు ఐపీఎస్ అధికారులు కుట్రలు చేస్తున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి.ప్రస్తుతం పోస్టింగ్ లేకుండా ఉన్న అధికారుల్లో.. గత ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన పలువురు సీనియర్ అధికారులు ఉన్నారు. వీరంతా రకరకాల స్థాయిల్లో పలు కేసుల్ని నీరు గార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.కేసుల్ని దర్యాప్తు చేస్తున్న అధికారులను, పోలీస్ సిబ్బందిని వెయిటింగులో ఉన్న ఐపీఎస్ లు తమ వద్దకు పిలిపించుకుని మాట్లాడుతున్నారని ప్రభుత్వానికి సమాచారం అందింది. దర్యాప్తు బృందాలను విచారణ సరిగా చేయొద్దని తూతూ మంత్రంగా విచారణ ముగించాలంటూ వెయిటింగ్ లో ఉన్న కొందరు ఐపీఎస్ లు ప్రభావితం చేస్తున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి.కొన్ని కేసుల్లో తమ పేర్లతో పాటు వైసీపీ పెద్దల పాత్రను ప్రమేయాన్ని తక్కువ చేసి చూపేలా కేసులను దర్యాప్తు చేయాలని ఐపీఎస్ అధికారులు సూచించడంపై ఆధారాలతో సహా నివేదికలను ప్రభుత్వానికి అందించారు. వివిధ కేసుల్లో జరుగుతున్న అంతర్గత విచారణను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేసినట్టు ప్రభుత్వం గుర్తించడంతో శాఖపరమైన చర్యల్లో భాగంగా మెమోలు జారీ చేసినట్టు తెలుస్తోందవెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారుల తీరుతో కంగుతిన్న ప్రభుత్వ పెద్దలు, వైసీపీకి అనుకూలంగా ఇప్పటికీ పని చేస్తున్న వారిని గుర్తించాలని పోలీసు బాధ్యులకు సూచించినట్టు సమాచారం. పలు కేసుల దర్యాప్తులో అటంకం కల్పించే ప్రయత్నాలపై చర్యలు తీసుకోడానికి సిద్ధం అవుతోంది.ఈ పరిణామాలతో అప్రమత్తమైన డీజీపీ కార్యాలయం, వెయిటింగ్ లో ఉన్న ఐపీఎస్ అధికారులను రోజు వచ్చి హెడ్ క్వార్టర్స్ లో సంతకాలు చేసి వెళ్ళాలని ఆదేశాలు జారీ చేసింది. భారతీయ న్యాయ సంహితలో కేసు విచారణను ప్రభావితం చేయడం కూడా నేరంగా పరిగణిస్తున్న నేపథ్యంలో చట్టపరమైన చర్యలకు ఉన్న అవకాశాలు పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

## ఏపీలో భూకబ్జాలపై బుల్డోజర్!

-మొదటిపేజీ తరువాయి

ఉన్నాయి. వీటన్నింటి సంగతి తేల్చేందుకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా నేరుగా రంగంలోకి దిగారు. విశాఖలోని దస్పల్లా భూములు, హయగ్రీవ ల్యాండ్స్‌ను స్వయంగా పరిశీలించారు. ఎర్రమట్టి దిబ్బల ఆక్రమణల నేపథ్యంలో అక్కడికి కూడా వెళ్లారు. శారదా పీఠానికి కేటాయించిన భూముల విషయంలోనూ కదలిక కనబడుతోంది. అటు రామానాయుడు స్టూడియోకు ఇచ్చిన భూముల కబ్జాకు ప్రయత్నించారన్న ఆరోపణపైనా విచారణ జరుగుతోంది. విశాఖ కంటే ముందు.. విజయనగరం జిల్లాలో పర్యటించారు సిసోడియా. భోగాపురం మండలంలో సుమారు 120 ఎకరాల డి–పట్టా భూములు జిరాయితీగా మారిన తర్వాత రిజిస్ట్రేషన్ చేశారు. ఈ భూముల్లో ఓ 20 ఎకరాలను మాజీ సీఎస్ జవహర్ రెడ్డి బినామీలతో కొనుగోలు చేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నారు. అంతేకాదు.. విశాఖ, విజయనగరం జిల్లాల్లో 2 వేల కోట్ల రూపాయల విలువైన అసైన్డ్ భూములను చేజిక్కించుకున్నారనేది పీతల మూర్తి ఆరోపణ. స్వయంగా ప్రజలే రెవెన్యూ ఆఫీసులకు కదిలి వస్తున్నారు. తమ భూములు ఆక్రమించారంటూ ఫిర్యాదు ఇవ్వడానికి సామాన్యులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. పైగా స్పెషల్ సీఎస్ సిసోడియా కూడా భూకబ్జాలపై సీరియస్‌గా రియాక్ట్ అవుతుండడంతో.. తనకు అందిన ఫిర్యాదుల ఆధారంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.

## జగన్ పాలనలో అంతా విధ్వంసమే



-మొదటిపేజీ తరువాయి

యలమంచిలి మండలం కాంబొట్లపాలెంలో వరద బాధితులకు మంత్రి నిమ్మల నిత్యావసర సరుకులను అందించారు. రూ.10 లక్షల వ్యయంతో రహదారుల నిర్మాణ పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు పాలకొల్లులోని ఆయన కార్యాలయంలో పెద్ద సంఖ్యలో వచ్చిన జనాలను కలిశారు. కొందరు తమ ప్రాంతంలో సమస్యలపై తెలపగా ఇంకొందరు వ్యక్తిగత సమస్యలను చెప్పుకున్నారు. మంత్రి రామానాయుడు ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ సమస్యను ఆలకించి కొన్నిటికి అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఉద్యోగుల బదిలీల నేపథ్యంలో పలువురు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కలిశారు.

**79 ఎకరాలు కబ్జా చేశారు: నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**

జగన్నాథ గట్టు దగ్గర ఆక్రమణకు గురైన భూములను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె.. లక్ష్మీపురానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అనుచరులు, ఓ కానిస్టేబుల్ 79 ఎకరాల భూమిని కబ్జా చేశారని అన్నారు. దేవాలయాలు, ప్రభుత్వ బడులు, కాలేజీలు, ఆస్పత్రుల భూములను మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు ఆక్రమించారని ధ్వజమెత్తారు. ఇటీవల నంద్యాల జిల్లాకు వచ్చిన వైసీపీ అధినేత జగన్ ఐదేళ్లలో ఎన్నో చేశానని గొప్పలు చెప్పారని, కానీ కాటసాని అనుచరుల భూకబ్జాలు వైయస్ జగన్‌కు తెలియవా అని ఆమె ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని అనుచరులు భూకబ్జాలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, పేదలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని చెప్పారని ఎంపీ బైరెడ్డి శబరి ప్రస్తావించారు. కాగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమార్కులు జగన్నాథగట్టు భూములను అప్పనంగా దోచేశారని ఇటీవలే ఎంపీ అన్నారు. కోట్ల విలువైన ఎకరాల భూములను యథేచ్ఛగా కబ్జా చేసేశారని, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులే, అక్రమాలకు సహకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిందని, అక్రమార్కుల గుట్టు రట్టు చేయడానికి సిద్ధమైందని ఆమె హెచ్చరించారు.

## బిజినెస్ సెంటర్‌గా శ్రీ సిటీ

-మొదటిపేజీ తరువాయి

సీఈవోలతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. శ్రీసిటీ పర్యటన అనంతరం నెల్లూరు జిల్లాలో సోమశిల సాగునీటి ప్రాజెక్టును చంద్రబాబు సందర్శిస్తారు. అనంతరం సాయంత్రానికి ఉండవల్లి చేరుకుంటారు. సీఎం పర్యటన సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంజామల వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ వారు శ్రీసిటీలో పర్యటించారు. హెలిపాడ్ సహా బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సీఎం పర్యటన విజయవంతం చేయాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

## యాక్టివ్ పాలిటిక్స్‌లోకి భారతి...

**కడప :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ టెన్షన్ తప్పిపోవడంతో రిలాక్స్ అయిన జగన్ మళ్లీ నవ్వుముఖంతో కనిపిస్తూ.. కూటమి ప్రభుత్వంపై సెటైర్లు మొదలుపెట్టారు. తాము చేసిన మేలు ఇంకా జనాల్లో ఉందంటూ మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఎండగడుతుంది కాని జగన్‌ని పెద్దగా ఎవరూ టార్గెట్ చేయడం లేదు. అసలు వైసీపీని ప్రతిపక్షంగా కూడా గుర్తించడం లేదు. వైసీపీ నేతలతో పాటు జగన్ దానిపై ఎక్కడ బెంగపెట్టుకుంటారో అన్నట్లు పీసీసీ ప్రెసిడెంట్ షర్మిల ఆ లోటు తీరుస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ ఏ ధీమాతో చెప్తున్నారో కాని షర్మిల మాత్రం వైసీపీకి అంత సీన్ లేదని తేల్చేస్తున్నారుషర్మిల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలుగా వైసీపీని, జగన్‌ని చీల్చి చెండాతున్నారు. గత ఎన్నికల్లో వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి వైసీపీకి ఎంత నష్టం చేయాలో అంతా చేశారు. ఓటమి తర్వాత కూడా వైసీపీని విడిచిపెట్టడం లేదు. సోదరుడు జగన్‌ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారు. ఇప్పటికీ వైసీపీ వైఫల్యాలను ఎండగడుతున్నారు. అధికారపక్షంగా కూటమి ఉన్నా విపక్షమైన వైసీపీని మాత్రమే టార్గెట్ చేస్తున్నారు. అయితే వైసీపీలో ఆమెను సమర్ధంగా ఎదుర్కోవడం ఎవరి తరం కావడం లేదు. గతంలో సజ్జల రామకృష్ణారెడ్డి కౌంటర్ ఇచ్చేవారు. ఓటమి తరువాత ఆయన సైలెంట్ అయ్యారు.ఇప్పుడు పేర్ని నాని సీన్‌లోకి వస్తున్నా.. షర్మిల దూకుడు ముందు ఆయన తేలిపోతున్నారు. దీంతో జగన్ పునరాలోచనలో పడ్డారంట. షర్మిలను కట్టడి చేయకపోతే మొదటికే మోసం వస్తుందని.. వైసీపీని బలోపేతం చేయడం కష్టమని భావిస్తున్నారంట. అందుకే ప్రత్యామ్నాయంగా షర్మిలను ఢీ కొనడానికి తన సతీమణి భారతీ అయితే సరిపోతారని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వైయస్ రాజశేఖర్ రెడ్డి కోడలిగా, జగన్ భార్యగా ఆమె ప్రజాక్షేత్రంలో అడుగుపెడితే.. ప్రజలు ఆహ్వానిస్తారని జగన్ భావిస్తున్నారంట.జగన్ ఇండియా కూటమి వైపు చూస్తున్నారన్న ప్రచారం విస్తృతంగా జరుగుతున్న తరుణంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగన్ సారథ్యంలోని వైసీపీ ఓ పిల్ల కాలువ అని, అది ఎప్పటికైనా మహాసముద్రమైన కాంగ్రెస్‌లో కలవాల్సిందేనని ఆమె వ్యాఖ్యానించారు. ఇండియా కూటమిలో వైసీపీ చేరుతుందన్న ప్రచారాన్ని ఖండించిన షర్మిల.. వైసీపీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని పరోక్షంగా వ్యాఖ్యానించడం ఆసక్తి రేపుతోంది.. గతంలోనే షర్మిల ఈ కామెంట్స్ చేసినా.. తాజాగా మరోసారి ఇదే అంశాన్ని ప్రస్తావించడం వెనక ఏమైనా మతలబు ఉందా..? అని రాజకీయ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.ఇండియా కూటమిలో వైసీపీ చేరుతుందనే ప్రచారాన్ని మాత్రమే ఖండించకుండా.. విలీనం అవుతుందనే తరహాలో షర్మిల చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయ వర్గాల్లో బిగ్ డిబేట్‌గా మారాయి. ఇప్పటికే ఏపీలోనూ బలపడాలని, అందుకోసం ఏమేం చేయాలన్న దానిపై కాంగ్రెస్ కసరత్తు చేస్తున్న టైంలో షర్మిల వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 19.08.24 సోమవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలనేదే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యం

## సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 18)

సమాజంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో శాంతియుతంగా జీవించాలనేదే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన లక్ష్యమని వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పొదిలిలోని శ్రీ వాసవి కళ్యాణ సదన్‌లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వితీయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు. పొదిలి మానవతా సంస్థ అత్యధిక సభ్యులతో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. నూతన కమిటీ మరింత ఉత్సాహంతో సేవలను కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి మొదటి కమిటీ అధ్యక్షులు కల్లం వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం నూతన కమిటీల చేత వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు.



### మానవత స్వచ్ఛంద సేవా సంస్థ 2024-2025 పొదిలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఛైర్మన్‌గా ముప్వల పార్థసారథి, వైస్ ఛైర్ పర్సన్‌గా షేక్ నూర్జహాన్ బేగం, కన్వీనర్‌గా కల్లం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కన్వీనర్‌గా కాకునూరి యల్లమందారెడ్డి, అధ్యక్షుడిగా సామంతపూడి నాగేశ్వరరావు, కార్యదర్శిగా బండి అశోక్, కోశాధికారిగా సోమిశెట్టి చిరంజీవి, సంయుక్త కార్యదర్శిగా భూమా సుమంత్, వైద్యశాఖ ప్రతినిధిగా గూడూరి వినోద్, విద్యాశాఖ ప్రతినిధిగా బివి రెడ్డి, మీడియా ప్రతినిధిగా షేక్ బాజీ, పర్యావరణ కమిటి ప్రతినిధి మేడా నరశింహారావు, అడ్మినిస్ట్రేటివ్ కమిటి డైరక్టర్లుగా కాటూరి వెంకటనారాయణ బాబు, వెలిశెట్టి వెంకటేశ్వర్లు (శ్రావణి), గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి), యక్కలి శేషగిరిరావు, తానికొండ వెంకట్రావు, డాక్టర్ యర్రం వెంకటరెడ్డి, అడ్వయిజరీ కమిటీ డైరక్టర్లుగా సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, షేక్ యస్థాన్ (రోటి), దర్నాసి రామారావు, డాక్టర్ స్వర్ణ గీత, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎం కరీముల్లా బేగ్, సోమిశెట్టి శ్రీదేవి, వై కిరణ్మయి, శాంతి కమిటీ సభ్యులుగా అప్పల వెంకట సత్యనారాయణ, బొగ్గవరపు శ్రీనివాసరావు (అమ్మవారిశాల శ్రీను), చిట్టెంశెట్టి వెంకట క్రిష్ణారావు, డాక్టర్ మణి, రావూరి శ్రీకాంత్ , యద్దు నగేష్, మామిడి వెంకటేశ్వర్లు, మేడా అనంత శ్రీనివాసరావు, చల్లా రాఘవరెడ్డి, బెల్లంకొండ విజయలక్ష్మిలు ఎంపికయ్యారు. (తరువాయి 4లో...)

## అండర్ వాటర్ టన్నెల్ జలకన్య పక్షుల షో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జనార్ధన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

ఒంగోలులోని మంగమ్మ కాలేజీ గ్రౌండ్ బైపాస్ రోడ్ వద్ద అండర్ వాటర్ టన్నెల్ జలకన్య పక్షుల షో ఎగ్జిబిషన్‌ను ఆదివారం రాత్రి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. అనంతరం దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు పట్టణంలో (తరువాయి 5లో...)



## గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

### మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 18)

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి, వైద్య శాఖ అధికారులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. గ్రామాలలో దోమలు విచ్చలవిడిగా వ్యాప్తి చెంది ప్రజలు డెంగీ, గన్యా, టైఫాయిడ్ జ్వరాల బారినపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో ప్రజలు విషజ్వరాలు బారిన పడి పేదలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లలేక స్థానికంగా ఉన్న ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారని, పలువురు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి జేబులు గుల్ల చేసుకునే (తరువాయి 5లో...)

## ఐ పాయింట్‌ని ప్రారంభించిన మంత్రి నారాయణ

### మొబైల్ రంగంలో రాణించాలని నిర్వాహకుల్ని అభినందించిన మంత్రి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 18)

నెల్లూరు నగరం హరనాథపురంలో ఐ పాయింట్ మొబైల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విచ్చే శారు. ముందుగా షాప్ యజమానులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. (తరువాయి 5లో...)



## నీటి కోసం అష్ట కష్టాలు

### గ్రామంలో నీటి ఎద్దటి తీవ్రం
### అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న అధికారులు
### పట్టించుకుండేవారు కరువు
### గ్రామంలో ట్యాంకర్ల ద్వారా తోలుతున్న నీటిని అడ్డుకుంటున్న అధికారులు
### పంచాయతీకి రండని సర్పంచ్‌ని వేధిస్తున్న అధికారులు
### టిడిపి వాళ్ళు, అధికారులు వేధించడం వల్ల
### గ్రామంలో నీటిని నిలిపి వేశారని సర్పంచ్ ఆవేదన
### గ్రామంలో నీటిని సరఫరా చేస్తే యం బుక్కులు రికార్డ్ చేయను



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 18)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ప్రభుత్వ అధికారులు కూటమి ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని గ్రామ సర్పంచ్‌కి విలువలు ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారని సర్పంచి ఆదినారాయణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని గొబ్బూరు గ్రామంలో సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ కేవలం టిడిపి వాళ్లు నీకు టాంకర్లు ఇవ్వలేదని మనసులో పెట్టుకుని నీటి ట్యాంకర్లను ఎలా నిలిపివేయాలని ఒక పకడ్బందీ పథకంతో సంబంధిత అధికారి వద్దకు వెళ్లి గ్రామంలో నీళ్లు తోలకుండా అడ్డుకట్ట వేశారని సర్పంచ్ ఆది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గొబ్బూరు గ్రామంలో నీటిని సరఫరా నిలిపివేశారు. గ్రామ సర్పంచ్ నీళ్లు తోలుతున్నప్పటికీ నీటి ట్యాంకర్ల ద్వారా విభేదాలు రావడంతో గ్రామంలో తోలుతున్న నీటి సరఫరా కూడా నిత్యం నిలిపివేశారు. దీంతో ప్రజలు హైవే రహదారిపై రోడ్డెక్కి మహిళలు ధర్నాకు దిగారు. ఆర్డబ్ల్యూఎస్ (తరువాయి 5లో...)

## ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలనేదే

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యం

















## అండర్ వాటర్ టన్నెల్ జలకన్య పక్షుల షో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జనార్ధన్





తొలిసారిగా అండర్ వాటర్ టన్నెల్, జలకన్య, పక్షులు,షో పెట్టడం జరిగిందని, ఇక్కడ రకరకాల పక్షులని కూడా చూడవచ్చున్నారు. చిన్నపిల్లలకు చూపించ తగ్గ ఎగ్జిబిషన్ అని, ఎంతో ఉత్సాహంగా ఉంటుందని తెలిపారు. ఒంగోలు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పిల్లలతో సరదాగా గడపచ్చని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఎక్కడో సముద్రంలో ఉండే జలకన్య లాగా ఇక్కడ కూడా రియల్‌గా జలకన్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నిర్వాహకులు ఎం కోటిరెడ్డి, ఎం రాజారెడ్డి, ఈదుపల్లి శివ, ఈదుపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

పరిస్థితి నెలకొందన్నారు.గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ఫాగింగ్ ప్రతి రోజు విధిగా చేపట్టాలన్నారు. విష జ్వరాలకు సంబంధించిన మందులు సరిపడా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలను విషజ్వరాల బారినపడకుండా వైద్యశాఖ అవగాహన కల్పించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ను అప్రమత్తం చేసి ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి విష జ్వరాల గణన, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన చర్యలు

## నీటి కోసం అష్ట కష్టాలు




అధికారుల నిర్లక్ష్యమే ఈ నీటిని నిలిపివేయడం కారణమని గ్రామంలో ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వైసీపీ సర్పంచ్ గ్రామం మొత్తం నేను సరఫరా చేస్తున్నాననే తప్పు, వేరే ఉద్దేశం లేదని, దీనిలో భాగంగా గ్రామంలో తోలుతున్న నీటిని టిడిపి వాళ్లకు తీర్మానాలతో పాటు ట్యాంకర్లు కూడా ఇవ్వలేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి దీనిని పెద్ద పంచాయతీగా ఏర్పాటు చేసి నీటిని సర్పంచ్ తోలకుండా చూడాలని గ్రామంలో ఈ తతంగం జరుగుతుందని సర్పంచ్ గోడు వెళ్లపుచ్చుకుంటున్నాడు. గ్రామంలో సర్పంచ్ నీటిని సరఫరా చేస్తే వాటికి సంబంధించిన ఎటువంటి ఎం బుక్కులు రికార్డు చేయను అని సర్పంచ్‌కి అధికారులు చెప్పారని ఆరోపించారు. గ్రామంలో నువ్వు అసలు నీటిని సరఫరా చేయకు, నువ్వు నాకు ఫోన్ చేయకు అని ఆ సర్పంచ్‌కి ఫోన్ ద్వారా చెప్పాడన్నారు. ఫోన్ చేసినా తాను ఫోన్ లిఫ్ట్ చేయను అని అధికారి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దీంతో సర్పచ్ గ్రామంలో నీటిని సరఫరా నిలిపివేశారు. గ్రామంలో ప్రజలు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గ్రామ పెద్దలు మహిళలు కోరుతున్నారు.

## ఐ పాయింట్‌ని ప్రారంభించిన మంత్రి నారాయణ

ఈ సందర్భంగా మంత్రి నారాయణ చేతుల మీదుగా ఐ పాయింట్ మొబైల్ షాప్‌ని ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ఐ పాయింట్ మొబైల్ షాప్ భవిష్యత్ లో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరించి బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. నగర వాసులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## శ్రీ సూర్య జ్యూయలర్స్ మరింత అభివృద్ధి చెందాలి

**నెల్లూరులో ఇంత పెద్ద షోరూమ్ పెట్టడం గొప్ప విషయం**
**వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**
**నెల్లూరు మాగుంట లేఅవుట్‌లో శ్రీ సూర్య జ్యూయలర్స్‌ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**
**పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు అబ్ధుల్ అజీజ్, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 18)**

నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని కింగ్స్ కోర్ట్ అవెన్యూలో రవి కుమార్ గుర్రం, సూర్య గుర్రం, డాక్టర్ సుజితలు శ్రీ సూర్య జ్యూయలర్స్ గోల్డ్, సిల్వర్, డైమండ్స్ షోరూమ్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ముందుగా అతిథులకి గుర్రం సూర్య, గుర్రం రవికుమార్‌లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ చేతుల మీదుగా జ్యూయలర్స్‌ని ప్రారంభించారు. షోరూమ్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి షోరూమ్ అంతా కలియ తిరిగి ఆభరణాలను వీక్షించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. బంగారు వ్యాపారంలో గుర్రం సూర్యకి అపారమైన అనుభవం ఉందన్నారు. అదే విధంగా బెంగుళూరులో హోల్ సేల్ బిజినెస్ కూడా చేస్తుండేవారన్నారు. ఇప్పుడు నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని చాలా విశాలమైన ప్రదేశంలో శ్రీ సూర్య జ్యూయలర్స్ ప్రారంభించారన్నారు. వీరి వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని...ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి నెల్లూరుని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. శ్రీ సూర్య జ్యూయలర్స్ లో సుమారు 35 మంది ఉద్యోగాలు చేస్తున్నారని...అంటే 35 కుటుంబాలు వారి మీద ఆధార పడి ఉన్నాయన్నారు. ఇంకా వందలాది మందికి వీరి ఆర్గనైజేషన్‌లో అవకాశాలు కల్పించాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని చెప్పారు. జిల్లా ప్రజలందరూ శ్రీ సూర్య జ్యూలయర్స్‌లో నాణ్యమైన వస్తువులును కొనుగోలు చేసి ఆదరించాలని నారాయణ



కోరారు. అబ్ధుల్ అజీజ్ మాట్లాడుతూ...నెల్లూరు నగరంలో శ్రీ సూర్య జ్యూయలర్స్ ఇంత పెద్ద షోరూమ్‌ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు కుర్రాడు సూర్య...ఈ రంగంలో ఎంతో కష్టపడి ఇక్కడే పెద్ద షోరూమ్‌ని ఏర్పాటు చేసి...వందలాది మంది ఉద్యోగాలు కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, నగరాధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి




**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 18)**

భారతీయ జనతా పార్టీ మీద అనుచిత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న అనుమల వీడు గ్రామానికి చెందిన సంజయ్ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని బిజెపి నాయకులు ఆదివారం గిద్దలూరు సిఐ సురేష్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఇదే వ్యక్తి పలుమార్లు పార్టీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. పోలీస్ అధికారులు హెచ్చరించినా అతని లో మార్పు రాలేదని, మరల మరల పోస్టింగ్ పెడుతూ పార్టీ ప్రతిష్టను దెబ్బ తీస్తున్నారని తెలిపారు. బిజెపి ప్రతిష్ఠకు భంగము కలిగేరీతిలో వ్యవహరిస్తుండటంపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఎస్సీ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,రూరల్ మండలం అధ్యక్షులు కె.తిరుపాల్‌రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూ రీ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ బి జె వై ఏం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరంకు విశేష స్పందన

## అధోని పట్టణ వామ్ అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా

(షణ్ముఖ వెలుగు, ఆదోని, ఆగస్టు 18)

వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్) వారి ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరాం హాస్పిటల్ వారి సహకారంతో ప్రముఖ ఎన్నారై కాకబాళ్ నగేష్ వారి సౌజన్యంతో ఆర్యవైశ్య హాస్టల్లో ఈ నెల18వ తేదీన జరిగిన “ఉచిత కంటి ఆపరేషన్ల శివరం కు విశేష స్పందన లభించిందని దాదాపు 218 మంది పేషెంట్లు హాజరై కంటి వ్యాధులకు సంబంధించిన వ్యాధులకు లక్షణాలకు పరిష్కార మార్గం కనుగొని కృతార్థులైనారని ఆదోని పట్టణ వామ్ ప్రెసిడెంట్ వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరికి విలువైన కంటి శుక్లాన్ని ఉచితంగా అమర్చి అక్కడ ఆస్పత్రిలో పేషెంట్లు ఉండడానికి



కావాల్సిన ఆహార, వసతి సౌకర్యాలను ఉచితంగా కల్పించి ఆదోని నంద్యాల రానుపోను రానా సౌకర్యం గుర్తించగా ఉచితంగా కల్పించి పేషెంట్లకు ఒకరిపై ఖర్చు కాకుండా ఆపరేషన్లు చేస్తున్నామని, దీని ద్వారా ఖరీదైన వైద్యానికి నోచుకోని ఎంతో మందికి దారి చూపి కంటి చూపు కలిగించడంలో ఆరోగ్యవంతులు సఫలీకృతులు అయినందుకు తమకెంతో ఆనందంగా ఉందని శిబిర సౌజన్యకర్త శ్రీ కాకుబళ్ నగేష్ అన్నారు. ఈ కార్యక్రమంకు ఆదోని పట్టణ వామ్ అధ్యక్ష,కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, నాయకంటి రఘు ఉపాధ్యక్షులు యాతగిరి వెంకటేశ్వర్లు సభ్యులు, వెంకటేష్ బాబు, రాజేష్, మహిళా విభాగ్ అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు మమతా, నాయకంటి శ్రీదేవి, తదితరులు హాజరయ్యారు.



# వ్యాధి పీడిత పిల్లలకు న్యూట్రిషన్ టార్గెటెడ్

## సివిల్ సప్లై గురించి అపాయింట్మెంట్ ఇప్పిస్తాను

## జనసేన జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 18)

వ్యాధిని తట్టుకునేందుకు న్యూట్రిషన్ ఫుడ్ ఇస్తే వీరిలో ప్రయోజకులను చూడవచ్చు అనే మాట పలు సార్లు నిర్మల్ కుమార్ అన్నారు. మొన్న ఈ మధ్య వీరిలో ఒకరు ఎంసెట్ ర్యాంకు సాధించారు. దీనిని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టి కూడా తీసుకెళ్తామని జనసేన నాయకులు గునుకుల కిషోర్ అన్నారు. గత పాతిక సంవత్సరాలుగా నాకు సమాజ సేవ అనేది ఒక వ్యసనంలా మారింది. జనసేన నాయకులు కూడా సమాజ సేవను బాధ్యతగా బుజాలపై మీద మోస్తున్నారు. అబైండింగ్ హోప్ చర్చ్ నిర్వాహకులు నిర్మల్ కుమార్ మాటలు చెప్పే వారి కంటే చేతలు చేసేవారు మిన్న మూడేళ్ళ ముందు వ్యాధి పీడిత పిల్లలకు గుడ్లు ఇమ్మంటే అప్పటి నుండి న్యూట్రిషన్ ఫుడ్ నిర్విరామంగా సరఫరా చేస్తున్న నిర్మల్ కుమార్ అభినందనీయులు అని సీనియర్ జర్నలిస్ట్ జయప్రకాష్ అన్నారు. టార్గెటెడ్ సివిల్ సప్లై స్కీం కింద వ్యాధిగ్రస్తులైన ఈ బిడ్డలకు న్యూట్రిషన్ ప్రభుత్వం తరపున అందే విధంగా ప్రయత్నిస్తామని జనసేన నాయకులు అన్నారు. నెల్లూరు రూరల్, అబైండింగ్ హోప్ చర్చ్,కొండాయ పాలెం, టైటస్ నిర్మల్ కుమార్ గారి ఆహ్వానం మేరకు జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ గారు, జనసేన నాయకులు గునుకుల కిషోర్,నూనె మల్లికార్జున యాదవ్ కృష్ణారెడ్డి తదితరులు రోగగ్రస్థులైన పిల్లలకి పౌష్టికాహారం సప్లై చేసే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా టైటస్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ సేవాగుణం మెండుగా ఉన్న పార్టీ జనసేన పార్టీ అనిపిస్తుందన్నారు. సేవా భావం గల,సామాజిక స్పృహ కలిగిన నాయకులు వేములపాటి అజయ్, గునుకుల కిషోర్ లాంటి వారిని చూస్తుంటే నాకు అనిపించిందన్నారు. నాకు సేవ అనేది వ్యసనంగా మారింది గత మూడు సంవత్సరాల కిందట సీనియర్ జర్నలిస్ట్ జయప్రకాష్ గారు వ్యాధిగ్రస్తులైన బిడ్డలకు గుడ్లు ఇస్తామని తెలుపగా.. అప్పటినుంచి ఎక్కువ డోసేజ్లో మెడిసిన్ తీసుకుంటున్న ఈ పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ ని ఇవ్వాలని సంకల్పించి 15 మందితో స్టార్ట్ చేసిన ఈ కార్యక్రమం రోజు 300 మందికి నిర్విరామంగా మూడు సంవత్సరాలూ ప్రతి నెల ఇస్తున్నామన్నారు. ప్రతి నెల న్యూట్రిషన్ ఫుడ్ని ఎలా ఇవ్వాలి. ఎవరెవరిని పిలిచివ్వాలి అనేది జీవితం లో ఒక భాగంగా అయిపోయింది. జనసేన పార్టీ తరపున ఇది గవర్నమెంట్ సప్లై చేసేటట్లు చూస్తామని మాటిచ్చిన జనసేన నాయకులకు అభినందనలు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ జయప్రకాష్ మాట్లాడుతూ సామాజిక సమస్యల మీద ఎంతో అవగాహన ఉన్న గునుకుల కిషోర్, అదేవిధంగా సమాజానికి సేవ చేయాలని వచ్చిన అనంతరామయ్య అబ్బాయి వేములపాటి అబయ్‌లను చూస్తే సేవాభావాలు,సమాజం పట్ల జాగ్రత్త ఉన్నవారందరూ ఈ పార్టీలో ఉన్నారని పిస్తుంది. మీరు చొరవ తీసుకొని గతంలో కిషోర్ తెలిపినట్లుగా న్యూట్రిషన్ ఫుడ్ ను గవర్నమెంట్ నుంచి సప్లై చేసేటట్టు చర్యలు తీసుకుంటే మంచిదని తెలిపారు. జనసేన నాయకుడు గునుకుల కిషోర్ మాట్లాడుతూ...గతంలో ఎన్నోసార్లు మా గురువు నిర్మల్ కుమార్ ద్వారా ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నాను. న్యూట్రిషన్ ఫుడ్ విషయమై గతంలో మా పెద్దలు వేములపాటి అజయ్ గారిని సంప్రదించి టార్గెట్ సివిల్ సప్లై కింద స్కీం కింద పౌర సరఫరాల శాఖ మాత్యులు మా జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్ గారితో చర్చించి వీరికి న్యూట్రిషన్ ఫుడ్ అందజేయడంలో చొరవ తీసుకోవాలని చెప్పాను.. ఈరోజు నిర్మల్ మరియు అజయ్ గార్ల స్నేహితుడైన డేవిడ్ వల్ల ఆయన ఇక్కడికి రావడం ఇది తొందర లో కార్యరూపం ధరిస్తుందని భావిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేయడం గొప్ప విషయమని.. రాబోయే నెలకి సరిపడా పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ని జనసేన పార్టీ తరపున సప్లై చేస్తామన్నారు. టార్గెట్ సివిల్ సప్లై కింద దీనిని అందించగలవేమో అనే విషయం మా మనోహర్‌తో చర్చించి మీకు అపాయింట్మెంట్ ఏర్పాటు చేస్తానని తన వంతు ప్రయత్నం గా ఈ విషయాన్ని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది వ్యాదిగ్రస్తులైన పిల్లలతో పాటు జనసేన పార్టీ నాయకులు వేములపాటి అజయ్, గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, కారంపూడి కృష్ణారెడ్డి, కార్యాలయం ఇన్చార్జి జమీర్, డేవిడ్, , సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్, రిటైర్డ్ ప్రభుత్వ అధికారులు, సీనియర్ రచయితలు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

## ఎమ్మెల్యే దామచర్లకు సూచన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

ఒంగోలు నగర అభివృద్ధి పై దృష్టిసారించాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు సిపిఎం ఒంగోలు నగర కమిటీ సూచించింది. సిపిఎం ఒంగోలు నగర కమిటీ సమావేశం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశ తీర్మానాలను పార్టీ నగర కార్యదర్శి జి.రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఒంగోలు నగరంలో ప్రజా సమస్యల పట్టించుకోకుండా కార్పొరేటర్లను మేయరను తమ పార్టీలోకి చేర్చుకునే పనిలో అధికార పార్టీ ఉంది. కార్పొరేటర్లు మేయరు ప్రజలు మంచినీటి సమస్యతో బాధపడుతుంటే ఆ సమస్యను పరిష్కరించకుండా కౌన్సిల్ సమావేశాలు జరపకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ తమ స్వార్థం కోసం పార్టీ ఫిరాయింపుల పనిలో బిజీగా ఉన్నారు. నగరంలో పారిశుధ్యం పడకేసింది. కాలువలు శుభ్రం చేసే స్థితిలేదు. మంచినీరు ఉన్న పంపిణీలో లోపం వలన నాలుగు రోజులకు ఐదు రోజులకు వచ్చే పరిస్థితి ఉంది. నిరంతరం రిపేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. దోమలు విపరీతంగా ఉన్నవి 'నివారణకు ప్యాకింగ్ లేదు. దోమల మందు చల్లడం లేదు. నగరంలో ఏ బజారులో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి ప్రజలను పిల్లలను ఇబ్బంది పెడుతున్నాయి. వాటిని పట్టుకుని దూర ప్రాంతాల్లో విడిచిపెట్టాలి. మున్సిపల్ పాలకవర్గం నగరంలో రోడ్లు రిపేరు కాలువలు నిర్మాణం కొత్త మంచి పైపులైను పనులు జరగటం లేదు. పోతురాజు కాలువ ఆధునికరణ పనులు ఆగిపోయినవి 'వర్షం పడితే రోడ్లు బురదమయం కాలువలు ఉన్న నీరు పోవటం లేదు. ఈ సమస్యలు కౌన్సిల్లో చర్చించి పరిష్కరించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. స్థానిక ఎమ్మెల్యే నగరపాలక సంస్థను అభివృద్ధి చేయడానికి గుండ్లకమ్మ మంచినీటి పథకానికి 400 కోట్లు రోడ్లు కాలువలు , పోతురాజు కాలువ అభివృద్ధి కోసంనిధులు , నగరంలో మెయిన్ రోడ్లు కాలువలుఅభివృద్ధి కోసం నిధులు తేవాలని, జంక్షన్స్ అభివృద్ధి కోసం నిధులు తేవాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తుంది. పై సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే ప్రజలను కూడగట్టి పోరాటం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బి వి రావు, ఎస్టి హుస్సేన్, టి మహేష్ , ధారా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువు పవిత్రను ఆశీర్వదించిన దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 18)

మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు వాస్తవ్యులు దారపనేని రాజేంద్ర, ధర్మపత్ని అన్నపూర్ణమ్మల ఏకైక పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి పవిత్రను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆదివారం రాత్రి పీసీ పల్లి మండలం చిరుకూరి వారి పల్లె గ్రామ వాస్తవులు చిరుకూరి వెంకటేశ్వర్లు ధర్మపత్ని వెంగమ్మ దంపతుల ఏకైక కుమారుడు శ్రీనివాస్‌తో వివాహం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం దారపనేని చంద్రశేఖర్ నూతన వధువుకు అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. దారపనేని జనార్దన్ రావు అండ్ బ్రదర్స్, దార పనేని చిన్న చెన్నయ్య, పచ్చావా వెంగయ్య, గడ్డం వెంకటరత్నం, తిరి వీధి కేశవరావు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నారాయణ, నరసింహారావు, మానం మల్లికార్జునరావు, దేవరింటి కుటుంబ సభ్యులకు కిష్టమూర్తి, మిరియం సుబ్బరాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి), దారపనేని వారి కుటుంబ సభ్యులు, తిరివీధి వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని నూతన వధువు పవిత్ర ను అక్షింతలతో ఆశీర్వదించి నూతన వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీగిరి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

## 19న విశేష స్నపన తిరుమంజనం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు ఆదివారం రాత్రి శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. తిరుపతి నుండి విచ్చేసిన టిటిడి ఆగమ శాస్త్ర పండితులు పరాంకుశం సీతా రామాచార్యులు బృందం, ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీవారికి సహస్ర నామార్చన, పంచాంగ పఠనం, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ కార్యక్రమాలను భక్తులు ప్రత్యక్షంగా వీక్షించి పులకితగాత్రులయ్యారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామ కృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీకుమారి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు .భక్తులకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఆలూరు కుమార ఆత్రేయ హిమబిందు ఆలూరు లక్ష్మి కుమారి శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పవిత్ర ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు విశేష స్నపన తిరుమంజనం , శ్రీవారికి పవిత్రాల సమర్పణ, సాయంత్రం హెూమ కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు శ్రీవారికి ఏకాంత సేవ జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# యడవల్లి గ్రామంలో పోలేరమ్మ జాతర





(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, ఆగస్టు 18)

మండలంలోని యడవల్లి గ్రామంలో టిడిపి సర్పంచ్ యేర్వ భూనేశ్వరి,భర్త మండల టిడిపి కన్వీనర్ మల్లికార్జున్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు కేతి వెంకట మురళీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పోలేరమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. యడవల్లి గ్రామ పెద్దలు, చిన్నలు పెద్దలు భక్తిశ్రద్ధలతో గ్రామదేవత పోలేరమ్మకు నైవేద్యం సమర్పించి ప్రత్యేకమైన భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భువనేశ్వరి మాట్లాడుతూ కార్మికులు, రైతులు పండించే పంటలు, ప్రజానీకం సుఖశాంతులతో ఉండాలని గ్రామ దేవత పోలేరమ్మను ప్రత్యేకంగా ముక్కుబడులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలు అందరూ కలిసి పెద్ద ఎత్తున పోలేరమ్మ జాతరను విజయవంతం చేశారు.

# ముక్కు వారి వివాహ వేడుకలో పాల్గొన్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 18)

ముప్పలపాడు పంచాయతీ రామాయపల్లిలో ముక్కు తిరుపతిరెడ్డి, తిరుపతమ్మ కుమారుడు ముక్కు వెంకట కృష్ణారెడ్డి వెడ్స్ మౌనికల పెండ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను దద్దాల నారాయణ యాదవ్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం వైసిపి నాయకులు గురు ప్రసాద్, ఆదినారాయణరెడ్డి, శేఖర్ నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ, ఏడుకొండల రెడ్డి, వైసీపీ నాయకులు గొబ్బెల్ల శ్రీను, మాదాల శీను, ముక్కు చెన్నారెడ్డి, ముక్కు తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానించిన గుడిపాటిపల్లి గ్రామస్తులు





(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, ఆగస్టు 18)

కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పెండ్లి కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముప్పలపాడు నుంచి మోటుపల్లి వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యం కట్టకిందపల్లి గ్రామంలో గ్రామస్థులు వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్ వాహనం ఆపి ఆప్యాయంగా పలకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, వైసీపీ నాయకులు సైకం వెంకటేశ్వర్లు, నల్లబోతుల చెన్నకృష్ణ, కాకర్ల వెంకటేశ్వర్లు, గుంటక రమణారెడ్డి, జక్కుల గుంటయ్య, ఓసూరి వెంకటేశ్వర్లు, రాయల్ల నరసింహులు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..

# చాకిచర్ల బుక్ డిపాజిట్ సెంటర్లో చదవడం మాకిష్టం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 18)

మండలంలోని ఉలవపాడు శాఖ గ్రంథాలయం అనుబంధమైన చాకిచర్ల బుక్ డిపాజిట్ సెంటర్లో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలైన పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులకు మంచి భావనలు నాలెడ్జ్ పెరుగుతుందని గ్రంథాలయ పాలకులైన డి కోటేశ్వరరావు తెలిపారు.

# నారాచి హత్య కేసులో బాధితురాలికి రూ.8.25 లక్షలు రిలీఫ్ మంజూరు చేసిన జిల్లా కలెక్టర్

## హతుడు మొలతోటి వెంకట్రావు కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసిన నీలం నాగేంద్ర

## నీలం నాగేంద్రకు కృతజ్ఞతలు తెలిపిన మొలతోటి మాధవి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

ఒంగోలు - పెళ్ళూరు హైవే శివారు నారాచి రెస్టారెంట్లో హత్యకు గురైన దళితుడు మొలతోటి వెంకట్రావు భార్య మాధవికి జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా రూ.8 లక్షల 25 వేలు రిలీఫ్ మంజూరు చేశారు. మాధవికి రిలీఫ్ మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. డబ్బు, అధికారం, పోలీసు కూడబలుక్కుని నిజాలు సమాధి చేయాలనుకున్న మొలతోటి వెంకటరావు హత్య కేసు అనేక మలుపులు తిరిగింది. 2023 సంవత్సరం ఆగస్టు రెండు రాత్రి బాపట్లకు చెందిన సుభానీ, నాగులుప్పలపాడు మండలం చదలవాడ సమీపంలోని కేశినేని వారి పాలెం గ్రామ మాల కులస్తుడు మొలతోటి వెంకట్రావులను దొంగతనానికి వచ్చారని అనుమానించి నారాచి రెస్టారెంట్ సిబ్బంది కర్రలు, పైపులతో తీవ్రంగా కొట్టారు. ఈ దాడిలో సుభాని తీవ్రంగా గాయపడగా, వెంకట్రావు అక్కడికక్కడే మరణించాడు. తీవ్రంగా గాయపడిన సుభానీని ఒంగోలు రిమ్స్‌లో చేర్చి, వెంకట్రావు శవాన్ని చిల్లపొదల్లో పారవేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంకట్రావు శవాన్ని పరిశీలించి, మొదట వెంకటరావు మరణాన్ని అనుమానాస్పద మృతిగా నమోదు చేశారు. దొంగ సొత్తు పంపకాల దగ్గర సుభాని వెంకట్రావుల మధ్య ఘర్షణ జరిగిందని, ఈ ఘర్షణలో వెంకట్రావు మరణించాడని, సుభాని తీవ్రంగా గాయపడ్డాడని ఖాకీ కథ ప్రచారం చేశారు. సుభానితో మాట్లాడి మరణించిన వ్యక్తి నాగులుప్పలపాడు మండలం కేశినేని వారి పాలెం గ్రామ మాల కులస్తుడు మొలతోటి వెంకటరావు అని తెలుసుకున్న పోలీసులు, నిజం బయట పెట్టలేదు. హతుడు కుటుంబ సభ్యులకు మరణ సమాచారం ఇవ్వలేదు. ఈ విషయం హైదరాబాదులో ఉన్న దళిత నేత నీలం నాగేంద్రరావుకు తెలియడంతో, నాగేంద్ర మాల మహానాడు నాయకుల్ని, నాగులుప్పలపాడు మండలానికి చెందిన దళిత నాయకుల్ని రిమ్స్‌కు పంపించారు. వెంకట్రావు కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. హుటాహుటిన హైదరాబాదు నుంచి బయలుదేరి నేరుగా ఒంగోలు రిమ్స్ కు వచ్చారు. మొలతోటి వెంకట్రావు శవాన్ని పరిశీలించి పోలీసు అధికారులతో మాట్లాడారు. అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులతో సంబంధాలు ఉన్న నారాచి రెస్టారెంట్ పేరు బయటకు రాకుండా చూసేందుకు పోలీసులు అనేక ప్రచారాలను జనంలోకి తీసుకెళ్లారు. అయితే నాగేంద్ర రంగంలోకి దిగాక వాస్తవ చిత్రం వెలుగు చూసింది. మొలతోటి వెంకట్రావు, సుభానిల మధ్య ఒంగోలులో స్నేహం కుదిరింది. కలెక్టరేట్ ముందు దాతలు పెట్టే భోజనం తింటూ, సాదర ఖర్చుకు చిన్న చిన్న దొంగతనాలకు అలవాటు పడ్డారు. ఇళ్ల పెరట్లో ఉండే వంట సామాను దొంగిలించి అమ్ముకునేవారు. ఈ క్రమంలో కొంతకాలంగా నారాచి రెస్టారెంట్లో వంట సామాను చోరీకి గురవుతుండడంతో అనుమానం వచ్చిన సిబ్బంది, సామాగ్రికి కాపలా ఉన్నారు. ఆ సమయంలో నారాచి వద్ద కనిపించిన వెంకట్రావు, సుభానీలను నారాచీలో పనిచేసే ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 11 మంది సిబ్బంది సినిమా పక్కిలో దాడి చేసి తీవ్రంగా కొట్టారు. వెంకట్రావు చనిపోయాడని నారాచి యాజమాన్యానికి తెలిసి, సాక్ష్యాలను మాయం చేశారు. వైసిపి ప్రజా ప్రతినిధి సాయం కోరారు. వైసిపి నేత సూచన మేరకు పోలీసులు కేసును నారాచి సిబ్బందిపై లేకుండా చేసేందుకు ప్రయత్నించారు. ఇందులో భాగంగానే సుభానీ కొట్టడం వల్ల వెంకట్రావు చనిపోయాడని కథ అల్లారు. చనిపోయిన వ్యక్తి ఊరు గాని, కులం గాని బయటకు చెప్పకుండా దాచి పెట్టారు. హత్యకు గురైన వ్యక్తి ఎస్సీ అని తెలిస్తే దళిత సంఘాలు రోడ్డు ఎక్కుతాయని ఆందోళన చేస్తాయని పోలీసులు హతుడు వెంకట్రావు గురించి చిన్న సమాచారం కూడా బయటకు పొక్కనివ్వలేదు. అయితే ఈ సమాచారం నీలం నాగేంద్రకు తెలియడంతో, నాగేంద్ర పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడడంతో, మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు,ఎస్సీ ఎస్టీ ఆక్ట్ నమోదు చేసి, వెంకట్రావును చంపిన నిజమైన హంతకులను అరెస్టు చేశారు. అనంతరం నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మొలతోటి వెంకట్రావు కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి రావలసిన రిలీఫ్ మంజూరు చేయాలని , పునరావాస చర్యలను చేపట్టాలని కోరారు. నాగులుప్పలపాడు తహసిల్దార్ కార్యాలయం నుంచి రిలీఫ్ రికమండేషన్ ఫైల్ త్వరగా వచ్చేలా నాగేంద్ర రెవెన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వచ్చారు.

ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా హతుడు మొలతోటి వెంకట్రావు భార్య మాధవికి 8.25 లక్షల రూపాయల రిలీఫ్ మంజూరు చేశారు. వెంకట్రావు కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నాగేంద్ర జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.

తన భర్త హత్యకు గురై మరణించిన విషయం ప్రభుత్వం కానీ పోలీసులు కానీ తనకు చెప్పలేదని, నాగేంద్ర వల్లే తన భర్త హత్య కేసులో తమకు న్యాయం జరిగిందని మొలతోటి మాధవి నాగేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

# జూనియర్ వైద్యురాలి పై హత్యాచారం చేసిన మానవ మృగాలను శిక్షించాలి

## దేశంలో జరుగుతున్న వరుస ఘటనలపై కేంద్రం స్పందించాలి
## స్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

కలకత్తాలో ఆర్‌జిఆర్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై అమానుషంగా అత్యాచారం జరిపి హత్య చేసిన మానవ మృగాలను అత్యంత కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ డిమాండ్ చేశారు. ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ వద్ద టెంట్ వేసి నిరసన తెలియచేస్తున్న ఒంగోలు రిమ్స్ కళాశాల వైద్య విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ మద్దతు తెలియజేశారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు రేయింబవళ్ళు అనేక ప్రయాసలకు ఓర్చి తమ విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అలాంటి వైద్యులకే తమ విధి నిర్వహణలో రక్షణ లేకపోవడం అత్యంత ఆందోళనకరమన్నారు. ఆర్‌జిఆర్ ఆసుపత్రిలో సీసీ కెమెరాలు సెక్యూరిటీ వంటి కనీస భద్రతా చర్యలు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం అత్యంత బాధ్యతారాహిత్యం అన్నారు. సాక్ష్యాధారాలను లేకుండా చేసేందుకు దుండగులు ఇదే ఆసుపత్రిపై దాడి చేసి భీభత్సం సృష్టించడం ఒక పథకం ప్రకారం చేసే పనిగా ఉందన్నారు. ఈ దుర్ఘటన పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అత్యాచారాలు హత్యలు నివారించి వైద్యుల రక్షణకు కఠిన చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అర్ధరాత్రి ఒంటరిగా మహిళ తిరిగే స్వేచ్ఛ వచ్చిన నాడే ఈ దేశానికి నిజమైన స్వరాజ్యం సిద్ధించినట్లని జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. కానీ వేలాదిమంది ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వైద్య విద్యార్థులకు రక్షణ లేకపోవడం అత్యంత ఆందోళనకరం. ఆగస్టు 9 క్విట్ ఇండియా డే రోజునే బెంగాల్లో ఈ ఘోరం జరగడం 78 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో పిల్లలు, విద్యార్థినిలతో సహా మహిళలకు భద్రత లేదని నిరూపించింది. అభివృద్ధి పేరుతో పాలకులు విదేశీ విష సంస్కృతిని దేశంలో ప్రవేశపెట్టడం ఈ ఘాతుకాలకు కారణభూతం అవుతోందన్నారు. ఈ విధానాలకు పాతర వేసేందుకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని, వైద్య విద్యార్థులు చేస్తున్న ఈ న్యాయ పోరాటానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మద్దతు తెలిపిన వారిలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ముగ్గురు కొత్త ఎస్ఐల నియామకం

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 18)

గిద్దలూరు నియోజకవర్గంలోని మూడు మండలాలకు నూతన ఎస్ఐలు నియమితులయ్యారు. బేస్తవారిపేట ఎస్ఐగా రవీంద్రారెడ్డి , (గతంలో గిద్దలూరు, బేస్తవారిపేటలలో పనిచేశారు). కంభం ఎస్సైగా నరసింహారావు( ప్రస్తుతం బేస్తవారి పేటలో విధులు నిర్వహిస్తున్నారు). రాచర్ల నూతన ఎస్ఐగా కోటేశ్వరరావు (గతంలో బాపట్లలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు)లు త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# జీవో 117 రద్దు చేయాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి వినతి

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 18)

జిఓ నెం.117 రద్దు చేయాలని కోరుతూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి గిద్దలూరు నియోజకవర్గ యూటీఎఫ్ బృందం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో గిద్దలూరు యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి

## వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి
## తక్షణమే పనులు ప్రారంభిస్తాం
## పట్టణ పేదలకు కూడా ఈ పథకం అమలును పరిశీలిస్తాం మంత్రి స్వామి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)**

గత రెండు నెలలుగా ఆగిపోయిన ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి గ్రామీణ పేదలను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బృందం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి అర్జీ ఇచ్చారు. ఆదివారం మంత్రిని కలిసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కేజీ మస్తాన్, వి.మోజస్, కె.వెంకటేశ్వర్లు జిల్లాలో ఉపాధి హామీ పనులు ఆగిపోయినందున పేదలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వ్యవసాయ పనులు లేని కాలంలో జిల్లాలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతాయని ప్రతిరోజు రెండు లక్షల మంది పైగా కూలీలు జిల్లాలో పనిచేసేటువంటి జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో ఉపాధి పనులు ఆగిపోవడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీపనిలో గతంలో పనిముట్లు ఇచ్చే వారిని, పే స్లిప్పులు, మెడికల్ కిట్లు, ప్రథమ చికిత్స పెట్టెలు, మజ్జిగ, మంచినీళ్లు లాంటి కనీస సౌకర్యాలు కల్పించే వారిని వాటిని పునరుద్ధరించాలని వారు కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 600కి, పని దినాలు ఏడాదికి 200 రోజులకు పెంచాలని వారు కోరారు. పేదరిక నిర్మూలనకు, పేదల చేతుల్లో కొనుగోలు శక్తి పెరగడానికి, దేశ ఆర్థిక సంక్షోభం నివారణకు ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు ఏడాదికి కేటాయించాలని మేధావులు చెబుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు దొరకక పట్టణాలకు వలస పెరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని పట్టణాల్లో ఉన్న శివారు ప్రాంతాల్లోని పేదలకు పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పనులు ఆగిపోయిన మాట వాస్తవమేనని, తక్షణమే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. పట్టణాలకు వలసలు పెరిగాయని, స్లమ్ ఏరియాలో ఉన్న పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించడం ద్వారా పేదలకు మేలు జరుగుతుందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అమలులోకి తెచ్చేందుకు తన వంతు ప్రయత్నం



చేస్తానని అన్నారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఈపాటికే పట్టణాల్లో పేదలకు ఉపాధి హామీ చట్టం అమలు జరుగుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అవసరమైతే వాటిని పరిశీలించి మన రాష్ట్రంలో అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీలో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుంటున్నదని, దాని నివారణకు తమ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు. అక్రమ పద్ధతులను సరిచేసేందుకే తాత్కాలికంగా పనులు ఆపాల్సి వచ్చిందని ఆయన అన్నారు. సోమవారం నుండి విస్తృతంగా పనులు కల్పిస్తామని, ఆగస్టు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి ఏడాది పాటు చేసే పనులు నిర్ణయిస్తామని తెలిపారు.

# అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాం

## మెగా జాబ్ మేళాతో యువతీ, యువకుల సంతృప్తి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 18)**

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా పట్ల యువకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యుడి కాలనీలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 60 మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యి నిరుద్యోగ యువతీ, యువకుల నుండి బయోడేటాలను తీసుకోవడంతో పాటు ఇంటర్వ్యూ నిర్వహించారు. సుమారు 600 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఆఫర్ ఎంపిక చేసామని వచ్చిన కంపెనీ ప్రతినిధులు తెలిపారు. సాయంత్రానికల్లా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు అయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా జరగటానికి కారకులైన జూలకంటి గౌతంరెడ్డి జూలకంటి అక్కిరెడ్డి రామా టాకీస్ జానీ బాబు ఎల్ ఎన్ ప్రసాద్, నిజమాన్ పవర్ సర్వీసెస్ సీనర్జీ వర్క్ ఫోర్స్ సొల్యూషన్స్ కంపెనీ వారికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 32వ రోజు డొక్కా సీతమ్మ సర్కిల్లో అన్నదానం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)**

ఆదివారం ఒంగోలు నగరంలోని లాయర్‌పేటలోని డొక్కా సీతమ్మ సర్కిల్ నందు డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన నిర్వహణ 32వ రోజున జరిగింది. ఈనాటి అన్నదాత అడ్డాల కళ్యాణ్ కుమార్ కుమార్తె అయిన అడ్డాల దృతిశ్రీ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పేదలకు అన్నదానం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. వారు ఎంతో మంచి హృదయంతో అన్నదాన కార్యక్రమానికి ముందుకు వచ్చి ఈరోజు రావడం చాలా అభినందనీయమన్నారు. అలాగే చిట్టితల్లి దృతిశ్రీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో చేసుకోవాలని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆ భగవంతుడు ఆశీస్సులు ఎప్పుడూ ఆ చిట్టితల్లికి ఉండాలని, అలాగే వారి కుటుంబ సభ్యులను కూడా భగవంతుడు అన్ని విధాల ఆదుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి శ్రీనివాసరావు, అడ్డాల సాయికుమార్‌లకు తదితరులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా అర్బన్ ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం





**(షణ్ముఖ వెలుగు, కావలి, ఆగస్టు 18)**

కావలిలో జరిగిన కావలి అర్బన్ ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం మహోత్సవం బృందావనం దేవస్థానం కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తటవర్తి రమేష్ అధ్యక్షుడిగా, ఓరుగంటి రామకృష్ణ సెక్రటరీగా, కంచర్ల చక్రి, కోశాధికారిగా, మిగతా కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ , ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సేగు షణ్ముఖరావు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు భవనాసి సురేష్ బాబు , తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు భయ్యా గురు ప్రసాద్, నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొండ ప్రవీణ్ శంకర్, పోడమాల రమేష్, పొత్తూరు శేషారావు తదితరులు పాల్గొన్నారు

# దుర్గి ఎస్ఐ సుధీర్ కుమార్‌ను అభినందించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 18)**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని హుటాహుటిన తన వాహనంలోనే మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించిన దుర్గి ఎస్సై సుధీర్ కుమార్‌ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అభినందించారు. దుర్గి మండల పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి మాచర్ల కు వస్తున్న సమయంలో దుర్గి శివారులోని పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి ఉన్నాడు. గమనించిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి సంఘటన స్థలానికి వద్దకు చేరుకుని అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ వచ్చేసరికి ఆలస్యమైందేమోనని భావించిన దుర్గి ఎస్ఐ సుధీర్ కుమార్ తన వాహనంలోనే గాయపడిన వ్యక్తిని మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అంబులెన్స్ వచ్చేవరకు ఎదురు చూడకుండా గాయపడ్డ వారిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించేందుకు చొరవ చూపిన ఎస్ఐను ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# నెల్లూరులో డీజే టిల్లు హీరోయిన్ నేహాశెట్టి సందడి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 18)**

నెల్లూరులో డీజే టిల్లు హీరోయిన్ నేహాశెట్టి సందడి చేశారు. నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ జువెలరీ షాప్ను ఆమె ప్రారంభించారు. జువెలరీ షాప్లో ఆభరణాలతో అలంకరించుకుని ఫోటోలకు పోజులిచ్చారు. నెల్లూరుకు వచ్చిన నేహాశెట్టిని చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జువెలరీ షాపులో అన్ని వర్గాలను ఆకట్టుకునే ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని నేహాశెట్టి అన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com